# జనవాహిని




## అమ్మ సెంటిమెంట్‌తో త్రివిక్రమ్ టచ్

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -82 శనివారం 13-1-2024 పేజీలు -4. వెల రూ.2/-

## యాదాద్రి'లో ఎందుకీ జాప్యం?

ఒప్పందం ప్రకారం 2021 నాటికే పూర్తి కావాలి

నామినేషన్ ప్రాతిపదికన పనులు బీహెచ్ఈఎల్‌కు ఎలా అప్పగించారు

థర్మల్ విద్యుత్ కేంద్రంపై సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫైర్



హైదరాబాద్:: జనవాహిని

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణం ఇంకా ఎందుకు పూర్తి కాలేదంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీహెచ్ఈఎల్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం 2020 అక్టోబర్ నాటికి 2 యూనిట్లు, 2021 అక్టోబర్ నాటికి 3 యూనిట్ల నిర్మాణం పూర్తి కావాలి. మొత్తంగా 4 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రారంభం కావాలి. కానీ ఇంత జాప్యం జరగడానికి కారణాలు ఏమిటి? కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో టెండర్లు ఆహ్వానించకుండా..నామినేషన్ పద్ధతిలో బీహెచ్ఈఎల్‌కు పనులు ఎందుకు అప్పగించారంటూ'భట్టి ప్రశ్నించారు.యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంపై శుక్రవారం ఆయన రాష్ట్ర సచివాలయంలో ఇంధనశాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజారిజ్వీతో కలిసి బీహెచ్ఈఎల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. థర్మల్ కేంద్రం నిర్మాణానికి జెన్‌కో రూపొందించిన అంచనాలు, బీహెచ్ఈఎల్ కోట్ చేసిన రేటు, ధరల విషయంలో బీహెచ్ఈఎల్‌తో జరిగిన సంప్రదింపులు, అగ్రిమెంట్ విలువ వంటి అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఇంధనశాఖ కార్యదర్శిని భట్టి విక్రమార్క ఆదేశించారు.

## కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై బీఆర్ఎస్‌ను దెబ్బతీయాలని చూశాయి




జనవాహిని బీఆర్ఎస్ ఎన్నటికీ బీజేపీ బీటీం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీజేపీతో గతంలో పొత్తు లేదని.. భవిష్యత్తులోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు.తెలంగాణ భవన్‌లో శుక్రవారం జరిగిన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. భువనగిరి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి చెందిన ముగ్గురు ఎంపీలను, ఇద్దరు ఎమ్మెల్యేలను ఓడించామని గుర్తు చేశారు. కేసీఆర్ 45 ఏండ్ల రాజకీయ జీవితంలో బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోలేదని స్పష్టం చేశారు

### బీటీం అయితే కవితపై కేసు పెట్టేదా?

బీఆర్ఎస్‌కు బీజేపీ బీటీం అయితే ఎమ్మెల్సీ కవితపై కేసు పెట్టేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కవిత అరెస్టు కాకపోవడానికి సుప్రీంకోర్టు జోక్యం తప్ప బీజేపీతో సంబంధాలు కారణం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై బీఆర్ఎస్‌ను దెబ్బతీయాలని చూశాయని విమర్శించారు

. గత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్‌ను ఓడించాయని అన్నారు. ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు వల్లే రెండు ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు వేర్వేరు నోటిఫికేషన్లు వచ్చాయని అన్నారు. అమిత్ షాను రేవంత్ రెడ్డి కలవగానే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పద్ధతి మారిపోయిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల తీరుపై హైకోర్టుకు వెళ్లినా తమకు నిరాశ తప్పలేదని తెలిపారు.



## లోకేశ్‌ను సీఎం చేయడమే బాబు లక్ష్యం

### విజయవాడ ఎంపి కేశినేని నాని విమర్శలు

: అద్వైత జనవాహిని అమరావతి,జనవరి12: టీడీపీ నుంచి వైసీపీలో చేరిన విజయవాడ ఎంపీ కేశినేని నాని మరోసారి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీలో అధికారం కోసం చంద్రబాబు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కూడా మోసం చేస్తారని, తన కొడుకు నారా లోకేష్‌ను సీఎం చేయాలన్నదే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు.రెండు సార్లు టీడీపీ ఎంపీగా గెలిచానని, విజయవాడలో కార్పొరేషన్‌తో పాటు సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను తాను గెలిపించానని వెల్లడించారు. తనను టీడీపీ నుంచి దూరం చేస్తే వైఎస్ జగన్ అక్కున చేర్చుకున్నారని వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి 54 సీట్లే వస్తాయని సర్వేలు చెబుతున్నాయని జోస్యం చెప్పారు.అమరావతి పేరిట భూములను తీసుకుని రైతులను మోసం చేశారని ఆరోపించారు. 30 సంవత్సరాలు అయినా అమరావతి అభివఅద్ధి చెందదని బాబుకు వివరించానని, బెజవాడలో ఎయిర్‌పోర్టు రాకుండా చంద్రబాబు కుట్ర చేశారని విమర్శించారు.




## అమెరికా, బ్రిటన్ మూల్యం చెల్లించుకోవాల్సిందే..

హెచ్చరించిన హౌతీలు




## స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ

పదేళ్ల నిరంకుశం నుంచి బటపడ్డ మన తెలంగాణ

సిఎం రేవంత్ పనితీరు...పద్దది బాగుంది

నెలరోజుల పాలనపై కోదండరామ్ విశ్లేషణ




## కెసిఆర్ పోరాటం వల్లనే తెలంగాణ

చావునోట్లో తలపెట్టి రాష్ట్రం తెచ్చారు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి



## రెండేళ్లలో పూర్తి చేయాలి

నల్లగొండ జిల్లాల్లో ప్రాజెక్టులపై అధికారులకు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ఆదేశం

'ఉదయ సముద్రం' మొదటి దశ పనులను వచ్చే ఏడాదికల్లా పూర్తిచేసి సాగునీరివ్వాలి

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను యుద్ధప్రాతిపదికన చేయాలి

హైదరాబాద్: జనవాహిని

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులను వచ్చే రెండేళ్లలోగా పూర్తి చేయాలని మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయసముద్రం, బ్రహ్మణవెల్లంల ఎత్తిపోతల పథకాల కింద కాల్వలతో పాటు ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్ఎల్‌బీసీ కాల్వలను పూర్తి చేసినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం నిర్వహణ కూడా చేపట్టలేదని విమర్శించారు. 10 ఏళ్లుగా నిర్వహణ లేకపోవడంతో చెట్లు, పూడికతో నిండిపోయాయన్నారు. సత్వరమే నిర్వహణ పనులు చేపట్టాలని, బెడ్, సైడ్ లైనింగ్ పనులను ఈ ఏడాదే పూర్తి చేయాలని ఆదేశించారు.ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద తొలి దశలో 50 వేల ఎకరాలకు, రెండవ దశలో మరో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో భూసేకరణ, కాల్వల నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరారు. ఉదయ సముద్రం మొదటి దశ భూసేకరణకు రూ.100 కోట్లు, పనుల కోసం మరో రూ.100 కోట్లను సత్వరంగా విడుదల చేస్తామని, పనులు నిర్విరామంగా కొనసాగించాలని కోరారు. వచ్చే ఏడాదిలో పనులు పూర్తి చేసి 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఆదేశించారు. గత ప్రభుత్వం అన్యాయం చేసింది..: కోమటిరెడ్డి

గత ప్రభుత్వం నల్లగొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. పనులు చివరి దశలో ఉన్న ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. అసెంబ్లీలో తాను ఎన్నో మార్లు మాట్లాడినా ఆనాటి ముఖ్యమంత్రి కనీసం స్పందించలేదన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ మురళీధర్ రావు, చీఫ్ ఇంజనీర్ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## తగ్గిన కరోనా కేసుల సంఖ్య




## అత్యంతం పొడవైన సముద్ర సేతు

### అటల్ బ్రిడ్జికి ప్రధాని మోడీ ప్రారంభం




:ముంబై,జనవరి12జనవాహిని

దేశంలోనే అత్యంత పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ ఈ బ్రిడ్జ్‌ని నిర్మించారు. సాధారణంగా ముంబయి నుంచి నవీ ముంబయికి చేరుకోవాలంటే గంటన్నర ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ వంతెన అందుబాటులోకి రావడం వల్ల 20 నిముషాల్లోనే చేరుకోవచ్చు. మొత్తం 21.8 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెనలో దాదాపు 16 కిలోమీటర్ల మేర నిర్మాణం అరేబియా సముద్రంపైనే ఉంటుంది. భూకంపాలు వచ్చినా చెక్కు చెదరకుండా ఉండేలా పటిష్ఠంగా ఈ వంతెనను నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.17,840 కోట్లు ఖర్చు చేసింది. ఆరు లేన్స్ ఉంటాయి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు వాణిజ్య పరంగానూ ఇది ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు.

## తనను ఎందుకు దూరం పెట్టారో తెలియదు

- అసభ్య పదజాలంతో మాట్లాడకపోవడమే అనర్హతేమో

-వైకాపా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



# కెసిఆర్ పోరాటం వల్లనే తెలంగాణ

మెదక్,జనవరి12 తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ మొక్కవోని పోరాటం వల్లే వచ్చిందని, చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ లేకుండా తెలంగాణ లేదని.. కేసీఆర్‌ను తెలంగాణను ఎవరూ వేరు చేయలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే మన నీళు మనకు వచ్చాయని, మన గ్రామలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజాతీర్పును అంగీకరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి వేసిన ప్రతి ఓటు కోసం కృతజ్ఞతతో పనిచేస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలం, జీడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మండలాలను, జిల్లాలను రద్దు చేస్తున్నట్లు తెలిసిందని, కొత్త విద్యుత్ పాలసీ తెస్తామని కాంగ్రెస్ అంటోందని, కొత్త పాలసీ అంటే పాత కాంగ్రెస్ కరెంటు తెస్తారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ రైతులకు ఇచ్చిన 24 గంటల కరెంట్‌పై అబద్ధాలు చెబుతున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, గజ్వేల్ డెవలప్‌మెంట్ అథారిటీని రద్దు చేశారని విమర్శించారు. మనం చేసిన అభివృద్ధిని కక్షతో అడ్డుకుంటున్నారన్నారు.



కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నామని, నెరవేర్చకపోతే ప్రజలు ఊరుకుంటరా? అని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలంటే రాజకీయం, బీఆర్ఎస్‌కు ప్రజలంటే బాధ్యత అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, ఓడినంత మాత్రన ప్రజలను వదిలేయమని.. వారి పక్షాన పోరాడతామని, బీఆర్ఎస్‌కు ప్రజలే దేవుళ్లని అన్నారు. ఎన్నికల హామీల అమలు కోసం ప్రజల పక్షాన అసెంబ్లీలో గట్టిగా పోరాడతామని హరీష్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ వచ్చింది కాబట్టే ఆసరా పెన్షన్ వచ్చింది, రైతుబంధు, రైతు బీమా వచ్చింది. కళ్యాణ లక్ష్మి వచ్చింది, దివ్యాంగుల పెన్షన్ వచ్చింది, కేసీఆర్ కిట్ వచ్చింది. ఇవన్నీ తెచ్చింది మన కేసీఆర్ అని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలే దేవుళ్లు. బట్ట కాల్చి బీఆర్ఎస్ మీద వేస్తామంటే ప్రజలు ఊరుకోరన్నారు. ఎన్నికల హామీల అమలు కోసం ప్రజల పక్షాన అసెంబ్లీలో గట్టిగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ హేమలత, అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ

హైదరాబాద్,జనవరి12 : తెలంగాణలో ఆంక్షలు బద్దలయ్యాయని.. ప్రాణం పోతున్న సందర్భంలో ఊపిరి పీల్చుకున్నట్టు అనిపిస్తోందని నెల రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే రోజులు వచ్చాయని అన్నారు. గత పదేళ్ల పాలన అంతా నిరంకుశంగా, నిర్బంధాలతో సాగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరకుశం రాజ్యామేలింద న్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నెల రోజుల కాంగ్రెస్ పాలన బాగుందని కొనియాడారు. వాట్సాప్ కాల్స్ ఆపేసి నార్మల్ కాల్స్ మాట్లాడుకునే స్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి,పాలనీతీరు బాగుందని.. జీతాలు సమయానికి రావడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, అన్ని అంశాలపై సమీక్షలు చేస్తూ మార్పు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ప్రభుత్వం ఎత్తేస్తుందని, ఉద్యమ కేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సేకరిస్తోందని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న తపతనో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పాపప్రక్షాళనకు కూడా పూనుకోవడం ఆహ్వానించదగ్గ అంశమని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించనున్నట్లు స్పష్టం చేశారు. పదవులు బాధ్యత తప్ప తమకు అవేమి అధికారాన్ని అనుభవించే అవకాశం కాదని చెప్పారు. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోమని ఆనాడే చెప్పామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం పార్టీ తెలంగాణ జన సమితి పోటీ చేయకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలో ఆయన ఆలోచనల్ని.. సేవల్ని తెలంగాణ అభ్యున్నతి కోసం వినియోగించుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ముందు నుంచీ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంమలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రిని చేయాలని అనుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఆ రెండు కాంగ్రెస్ ఖాతాలో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండింటిలో ఒకటి కోదండరాంకు ఇచ్చేలా హైకమాండ్ కు రేవంత్ సిఫారసు చేశారని చెబుతున్నారు. వారి నుంచి అనుమతి రాగానే తన తదుపరి చర్యలు తీసుకుంటారు. రాజ్యసభ ఇస్తారని గతంలో ప్రచారం జరిగినా ఆయనను మంత్రిని చేయాలని కోదండరాం అనుకుంటున్నారని చెబుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోదం దరాం పాత్ర కీలకం. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. కానీ జరిగిన పోరాటాన్ని బీఆర్ఎస్ మాత్రమే క్యాష్ చేసుకుంది. తర్వాత కోదండారంను మొత్తంగానే దూరం పెట్టింది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించారు. పదవుల కోసం అయితే కేసీఆర్ వెంటే ఉండేవారని.. ఆయన తెలంగాణ బాగు కోసమే పని చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. తెలంగాణ ప్రభుత్వ ఇమేజ్ పెంచుకోవడానికి ఆయన సేవలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. కోదండరాంను మంత్రిని చేస్తే.. బీఆర్ఎస్ పై నైతికంగా పైచేయి సాధించినట్లవుతుంది.

# ఆ కోడిపుంజు నాదే మహాప్రభో

వీడియో విడుదల చేసిన బాధితుడు

కరీంనగర్,జనవరి12 గత కొన్ని రోజులుగా నడుస్తున్న కరీంనగర్ కోడి పుంజు కథ మలుపు తిరిగింది. అధికారులు కోడి పుంజును వేలం వేద్దామనుకునే సరికి ఆ పుంజు తనదే అని బాధితుడు ఓ వీడియో రిలీజ్ చేశాడు. ఆ కోడి తనదేనని కోడి పందాల కోసం పుంజును సాకుతున్నానని వీడియోలో తెలిపాడు. తనది తనకు ఇవ్వాలని అధికారులను కోరారు. నాలుగు రోజుల క్రితం ఓ ప్రయాణికుడు వరంగల్ నుంచి వేములవాడకు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఎక్కి సంచిలో తను తెచ్చుకున్న కోడి పుంజును బస్సులో మరిచిపోయాడు. డ్రైవర్ బస్సులో సంచి ఉందనుకొని ఓపెన్ చేసి చూస్తే అందులో పుంజు ఉంది. వెంటనే అతను ఆ పుంజును తీసుకెళ్లి బస్టాండ్ లోని అధికారులకు అప్పజెపపాడు. ఆ కోడి మంచి దిట్టంగా ఉండటంతో సుమారు 6 కిలోలు ఉండొచ్చని అంచనా వేశారు. పందెం కోడి కావడంతో దాని గురించి ఎవరైనా బధితుడు వస్తే ఇద్దామనుకొని అధికారులు ఆ పుంజును నాలుగు రోజులు బస్టాండ్ లోని ఓ కంచెలో ఉంచారు. కానీ ఎవ్వరూ రాకపోవడంతో శుక్రవారం రోజు వేలం వేయాలని అధికారులు నిర్ణయించుకున్నారు. కరీంనగర్ -2 డిపో పరిధిలో వేలం నిర్వహించబడును అని అధికారులు ప్రకటన చేశారు. ఆసక్తి కలవారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన పందెం కోడి తనదేనని సిరిసిల్ల జిల్లా రుద్రంగికి చెందిన మహేష్ అనే వ్యక్తి ఓ వీడియో రిలీజ్ చేశాడు. తాను నెల్లూరు వాసినని వృత్తి రిత్యా సిరిసిల్లలో ఉంటున్నానని చెప్పాడు. సంక్రాంతికి ఊరికి తీసుకెళ్దామని కోడిని సాకానని తెలిపాడు. ఈనెల 9న కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తుండగా కోడిని సంచిలో పెట్టి మరిచిపోయానని చెప్పాడు. కోడి తనదేనంటూ ఆధారాలను ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీంతో కోడి పుంజు కథలో ట్విస్ట్ ఏర్పడ్డది. ఇప్పుడు అధికారులు ఆ కోడి పుంజును అతనికి ఇస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# బెయిల్‌పై నేడు పూచీకత్తు సమర్పించనున్న బాబు



అమరావతి,జనవరి12: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శనివారంసీఐడీ కార్యాలయానికి వెళ్లనున్నారు. బెయిల్ వచ్చిన క్రమంలో ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇసుక, మద్యం కేసుల్లో పూచీకత్తు సమర్పించ నున్నారు. ఇప్పటికే చంద్రబాబుకు హైకోర్టు ఈ మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ ఇచ్చింది. వారం రోజుల్లో దర్యాప్తు అధికారి ఎదుట హాజరై పూచీకత్తు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

కాగా.. చంద్రబాబుపై ఉన్న మూడు కేసులపై విచారణ జరిగిన సందర్భంలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అలాగే మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీ నరేష్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు ?

# యోగికి అయోధ్య ఆహ్వానం

అయోధ్య,జనవరి12): శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య ముస్తాబైతున్నది. మరో పది రోజులే గడువు ఉండటంతో చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రధాని మోదీ చేతుల మీదుగా జరగనుంది. దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తులుహాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోసం దళిత ప్రముఖుల కుటుంబాలకు, కరసేవకులకు, పలువురు ఇతర ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. కానీ సీఎంలలో ఒక్క యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్‌కు తప్ప మరే సీఎంకు ఆహ్వానం అందలేదు. ఆతిథ్య రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా ఇతర ఏ ముఖ్యమంత్రికి ఆహ్వానం అందలేని రామాలయ వర్గాలు వెల్లడించాయి. ఆలాగే కేంద్రమంత్రులకు ఆహ్వానం అందలేదు. ఇక ఆహ్వానం అందిన దళిత ప్రముఖుల కుటుంబాల్లో బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, కాన్షీరామ్ కుటుంబాలు ఉన్నాయి. అదేవిధంగా రామజన్మ భూమి ఉద్యమం సందర్భంగా మరణించిన కరసేవకుల కుటుంబాలకు కూడా ఆహ్వానాలు అందాయి. గుజరాత్‌లోని వారణాసికి చెందిన మిఠాయి తయారీదారులు రామమందిర ప్రారంభోత్సవ వేడుక కోసం 45 టన్నుల లడ్డూలను తయారు చేయనున్నారు. స్వచ్ఛమైన దేశీ నెయ్యితో ఈ లడ్డూలను తయారు చేస్తున్నారు. ఈ నెల 22న రామ్ లాలాకు ప్రసాదంగా వీటిని అందించనున్నారు. ఈ లడ్డూలను వీరు జనవరి 6 నుండి తయారు చేస్తున్నారు. రోజుకు 1200 కిలోల లడ్డూలను తయారుచేస్తున్నారు. జనవరి 22 లోపు 45 టన్నుల లడ్డూలను తయారు చేయాల్సి ఉంటుంది. అనంతరం భక్తులుకు వీటిని అందించనున్నారు.

# దేశీయ ఆకాశ్-ఎన్‌జీ క్షిపణి పరీక్ష విజయవంతం



దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్-ఎన్‌జీ( న్యూ జెనరేషన్) క్షిపణి పరీక్ష విజయవంతం అయినట్లు భారత్ రక్షణ పరిశోధన సంస్థ(డీఆర్‌డీఓ) ప్రకటించింది.ఒడిశాలోని చాందిపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్(ఐటీఆర్)లో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తక్కువ ఎత్తులో ఉన్న మానవరహిత వేగవంతమైన లక్ష్యాన్ని ఛేధించే ఆకాశ్-ఎన్‌జీ మిసైల్ పరీక్ష విజయవంతం అయిందని పేర్కొంది.ఇకపై ఈ క్షిపణిని భారత సైన్యం, వాయుసేన ఉపయోగించుకోనుందని తెలిపింది. ఆకాశ్-ఎన్‌జీ క్షిపణ వ్యవస్థ అత్యాధునిక, హైస్పీడ్‌తో వైమానిక దాడులను అడ్డుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ క్షిపణి పరిధి దాదాపు 80 కిలో మీటర్లు. ఆకాశ్ క్షిపణి ప్రయోగ పరీక్ష విజయవంతమైనట్లు డీఆర్‌డీఓ 'ఎక్స్'(ట్విటర్)లో పేర్కొంది.పూర్తిస్థాయి ఆయుధ వ్యవస్థ విజయవంతమైన పనితీరును భారత్ రక్షణ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. ఈ క్షిపణ దేశియంగా అభివృద్ధి చేసిన రేడియో ఫ్రీక్వెన్సీ సీకర్, లాంచర్, మల్టీ-ఫంక్షన్ రాడార్, కమాండ్ కంట్రోల్, కమ్యూనికేషన్ వ్యవస్థతో కూడిన క్షిపణి అని రక్షణ శాఖ పేర్కొంది.

# కరీంనగర్ పందెం కోడి వేలంలో ట్విస్ట్..



, కరీంనగర్: సంక్రాంతి వేళ..కరీంనగర్‌లో ఓ పందెం కోడి వార్త సందడి చేస్తోంది. మూడు రోజుల క్రితం కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సులో దొరికిన పందెం కోడిని వేలం ముందు ట్విట్ నెలకొంది.కోడి వేలం పాటను ఆపాలంటూ ఓ వ్యక్తి.. ఆర్టీసీ డిపో అధికారులకు విజ్ఞప్తి చేశాడు. ఆ పందెం కోడి తనదేనని, దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని మహేష్ అనే వ్యక్తి తెలిపాడు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన అతడు సిరిసిల్లలోని రుద్రంగి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికునిగా పని చేస్తున్నాడు.బంధువులు ఇచ్చిన పందెం కోడిని తీసుకొని రుద్రంగి నుంచి మహేష్ నెల్లూరుకి వెళ్తూ ఉండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో వరంగల్ చేరుకోగానే నిద్రమత్తులో బస్సు దిగి పోయానని తెలిపాడు. తన వెంట కోడి లేదన్న విషయాన్ని గ్రహించి వెంటనే బస్సు వద్దకు వెళ్లగా.. అప్పటికే బస్సు వెళ్లిపోయిందని బాధితుడు చెప్పాడు. ఆర్టీసీ అధికారులు పందెం కోడిని వేలం పాట వేస్తున్నారని తెలవడంతో ఆ కోడి తనదేనంటూ చెప్పాడు.

అసలేం జరిగిందంటే...?

ఈనెల 9వ తేదీన కరీంనగర్ ఆర్టీసీ డిపో-2కు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు వరంగల్ నుంచి వేములవాడకు వెళ్లింది. అక్కడి నుంచి తిరిగి కరీంనగర్ డిపోకి చేరుకుంది. బస్సు దిగి ఇంటికి వెళదామని బస్సు డ్రైవర్, కండక్టర్ సిద్ధమవుతుండగా, ఇంతలో కోడి కూత వినబడటంతో ఇద్దరూ అవాక్కయ్యారు. సీటు కింద దాన్ని సంచిలో జాగ్రత్తగా కట్టేసిన తీరు చూసి, ఎవరో ప్రయాణికుడు మర్చిపోయాడని గుర్తించారు.

# అమెరికా, బ్రిటన్ మూల్యం చెల్లించుకోవాల్సిందే..

హెచ్చరించిన హౌతీలు



టెహ్రాన్: తమపై దాడులు చేసిన అమెరికా, బ్రిటన్‌లకు యెమెన్‌కు చెందిన హౌతీ గ్రూపు మిలిటెంట్లు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. దాడులకు పాల్పడ్డ అమెరికా, యూరప్‌లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.హౌతీల డిప్యూటీ ఫారెన్ మినిస్టర్ అల్ ఎజ్జీ మాట్లాడుతూ 'యెమెన్‌పై హౌతీలు లక్ష్యంగా అమెరికా,బ్రిటన్‌లు భారీ దాడులు చేశాయి. ఇందుకు వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని అన్నారు.హౌతీ గ్రూపు మరో సీనియర్ మెంబర్ మాట్లాడుతూ ఎర్ర సముద్రంలో ఇప్పటికే అమెరికా, బ్రిటన్‌లకు చెందిన వార్ షిప్పులపై ప్రతీకార దాడులు ప్రారంభించినట్లు తెలిపాడు. మరోవైపు హౌతీ గ్రూపు లక్ష్యంగా అమెరికా, బ్రిటన్‌లు జరిపిన దాడులు క్రూరమైనవని ఇరాన్ అభివర్ణించింది. ఈ దాడులను ఖండిస్తున్నట్లు ప్రకటించింది.గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా యెమన్‌కు చెందిన హౌతీ గ్రూపు ఎర్ర సముద్రంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై డ్రోన్‌లు, మిసైళ్లతో గత కొంత కాలంగా దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గురువారం అమెరికా, బ్రిటన్‌లకు చెందిన బలగాలు సంయుక్తంగా హౌతీలు లక్ష్యంగా యెమెన్‌లోని పలు చోట్ల వైమానిక దాడులు చేశాయి.

# విద్యార్థికి చెంప దెబ్బ

యూపీ సర్కార్‌ను తప్పుపట్టిన సుప్రీం కోర్టు



లక్నో: ఉత్తర ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఓ ముస్లిం విద్యార్థి చెంపపై ఇతర విద్యార్థులను కొట్టమని శిక్ష విధించిన ఘటన తీవ్ర దుమారం రేపింది.అయితే తాజాగా ఈ ఘటనపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ తీరును తప్పు పట్టింది. ఇలాంటి ఘటనలు జరగకుండా యూపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదని జస్టిస్ ఏఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది.పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకున్న తీరుపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేయాల్సి ఉందని, కానీ.. యూపీ ప్రభుత్వం అలా చేయలేదని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. విద్యార్థుల్లో ఇటువంటి ప్రవర్తన మార్చాలని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడానికి నవంబర్‌లో టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టీఐఎస్ఎస్) నిపుణుల బృందాన్ని? నియమించిన విషయం తెలిసిందే. టీఐఎస్ఎస్ ఇచ్చిన సిఫార్సులు పరిశీలించాలని అవసరమైతే పిల్లల తల్లిదండ్రులతో సంప్రదించి తదుపరి సూచనలు చేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది ఫరాసత్‌కు సుప్రీంకోర్టు ధర్మాసనం సూచనలు ఇచ్చింది. అయితే ఈ సందర్భంగా.. టీఐఎస్ఎస్ సిఫార్సులు సరిగా లేవని న్యాయవాది ఫరాసత్ సుప్రీంకోర్టును వెల్లడించారు.


# 175 సీట్లలో గెలుపే లక్ష్యం

అభ్యర్థుల మార్పుసౌ వైవి సుబ్బారెడ్డి

విశాఖపట్నం,జనవరి12( విశాఖ నార్త్ నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాల్లో వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్రాతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. 175 నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు కోసం మార్పులు చేస్తున్నామన్నారు. గురువారం 20 అసెంబ్లీ స్థానాల్లో మార్పు చేశామన్నారు. ఇలా చేసిన మార్పుల్లో బీసీలకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబు వర్గాలను రెచ్చగొట్టి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ముద్రగడ జనసేనలోకి చేరడంపై తనకు తెలియదని.. అసలు దానిపై అవగాహన కూడా లేదని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కుటుంబంలో అర్హులైన వారు ఉంటే వారికీ సీట్లు ఇస్తున్నామన్నారు. కుటుంబ పరంగా తాము సీట్లు ఇవ్వడం లేదని.. ప్రజాబలం ఉన్న వారికి మాత్రమే సీట్లు ఇస్తున్నామని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

# తనను ఎందుకు దూరం పెట్టారో తెలియదు

- అసభ్య పదజాలంతో మాట్లాడకపోవడమే అనర్హతేమో
-వైకాపా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



విజయవాడ,జనవరి12: తనను ఎందుకు దూరం పెట్టారో తెలియదని, అసభ్య పదజాలంతో మాట్లాడకపోవడమే అనర్హతేమో అని వైకాపా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. పార్టీ తీరు తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. తనకు ఏ అర్హత లేదని మంత్రి పదవి ఇవ్వలేదో తెలియదని వైకాపా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. పెనమలూరు సమన్వయ కర్తగా మంత్రి జోగి రమేశ్‌ను అధిష్ఠానం నియమించింది. ఈ నేపథ్యంలో పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ సొంత పార్టీపై విమర్శలు చేశారు.

'ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు చేయకపోవడం, అసభ్య పదజాలం వాడకపోవడమే నా అసమర్థతా? వైకాపాలో బీసీలకు అగ్రతాంబూలం.. నేతి బీరకాయలో నెయ్యి చందమే. గన్నవరంలో పార్టీ గెలిచే పరిస్థితి లేదని నన్ను వెళ్లమన్నారు. బీసీ నేతను కాబట్టి అక్కడ ఓడినా పర్లేదని భావించారు. నేను వెళ్లేందుకు విభేదించడం పార్టీకి నచ్చలేదు. బలహీనవర్గాలకు పార్టీలో గుర్తింపు ఉంటుందని గతంలో చెప్పా. అది తప్పని తెలుసు కోవడానికి ఎంతో సమయం పట్టలేదు. బీసీ, ఎస్సీలు ఎవరి కాళ్లపై వారు నిలబడాలనుకుంటారు. మరొకరి పెత్తనంపై ఆధారపడాల్సి వస్తే ఆత్మాభిమానం చంపుకోరు' అని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు తెదేపాలో పార్థసారథి చేరడం ఖాయమని తెలుస్తోంది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్యనేతలు ఆయనతో చర్చించారు. వారు తెదేపాలోకి ఆహ్వానించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఈ నెల 18న కృష్ణా జిల్లా గుడివాడలో తెదేపా అధినేత చంద్రబాబు 'రా.. కదలి రా' బహిరంగ సభ జరగనుంది. ఆ వేదిక మీదే పార్థసారథి తెదేపాలో చేరేందుకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం.

# తగ్గిన కరోనా కేసుల సంఖ్య



న్యూఢిల్లీ,జనవరి12: దేశంలో కరోనా కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 609 కేసులు వచ్చాయి. ప్రస్తుతం దేశంలో 3వేల 368 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక గురువారం ఒక్కరోజే మూడు మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో కరోనా మరణాల సంఖ్య 5,33,412కి చేరింది. ప్రస్తుతం దేశంలో 0.01 శాతం మాత్రమే యాక్టివ్ కేసులు రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా ఉన్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

# రక్తదాన శిబిరం విజయవంతం






కామారెడ్డి జనవరి 12 జనవాహిణి
దోమకొండ శ్రీ మార్కండేయ మందిరంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి , దోమకొండ రక్తదాతల సమూహం సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని యువతీ యువకులు పాల్గొన్నారు శుక్రవారంరోజు 20 మంది రక్తదాతలు శిబిరంలో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దోమకొండ సి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఎం చల్లా సుధాకర్ , రక్తదాత సమూహక నిర్వాహకులు బాలే సురేందర్ ,గాజులపల్లి గోపాల్ రెడ్డి , మార్కండేయ పద్మశాలి సంఘం కార్యదర్శి బొమ్మెర గంగాధర్ ,ప్రతినిధులు కుందన వినోద్ ,చాట్ల అనిల్ ,సూరం రాము , ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ ప్రమోద్ , నూర్ సింగ్ , ప్రశాంత్ పోశెట్టి ఫయాజ్ గారు పాల్గొన్నారు.


# గొనె సంచులతో తూకం , సమయపాలన పాటించని చౌక ధర దుకాణాల పై కేసు నమోదు

- జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు





కామారెడ్డి, జనవరి 12 జనవాహిణి తూకంలో అవకత వకలకు పాల్పడిన , సమయ వేళలు సరిగ్గా పాటించకపోయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు చౌక ధరల దుకాణ డీలర్లను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల




మేరకు శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని పలు చౌక ధరల దుకాణాలను తమ బృందంతో కలిసి ఆకస్మికంగా తనఖీ చేశారు. కొన్ని చోట్ల తూకం సరిగ్గా వేస్తుండగా మరికొన్ని చోట్ల గొనె సంచులతో తూకం వేస్తున్నారని గమనించడం జరిగిందని, తద్వారా లబ్ధిదారుడు ఆ సంచి బరువు (సుమారు 600 గ్రాముల ) బియ్యం కోల్పోతున్నారని గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మిషన్ పై గొనె సంచితో బియ్యం తూకం చేస్తున్న ఒక చౌక ధర దుకాణాన్ని, సమయ వేళలు పాటించని మరో దుకాణాన్ని గుర్తించి శాఖాపరంగా కేసు నమోదు చేసి తగు చర్యకై ఆర్.డి.ఓ. కు తగు చర్యతో పాటు పెనాల్టీ విధించుదుటకు నివేదిక పంపామని మల్లికార్జున్ బాబు తెలిపారు. చౌక ధరల దుకాణాలను ఉదయం 8 నుండి 12 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 నుండి 8 గంటల వరకు తెరిచి ఉంచాలని, తూకంలో ఎలాంటి తేడా రాకుండా చూడాలని కోరారు. జిల్లాలోని చౌక ధరల దుకాణాలను తరచూ ఆకస్మికంగా తనిఖీ చేస్తుంటామని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డి ఎస్ ఓ హెచ్చరించారు. ఈ తనిఖీలో సహాయ పౌర సరఫరాల అధికారి నిత్యానందం, ఉప తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# నూనెపల్లె హరిజన వాడ లో చీరెల పంపిణీ కార్యక్రమం

- పదకొండు వందల మందికి పంపిణీ, పేదలకు సేవచేయడం దేవుడిచ్చిన వరం.

- నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మదు.



నంద్యాల ప్రతినిధి. జనవరి 12. జనవాహిణి న్యూస్.పేదలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరమని నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నూనెపల్లె,హరిజన వాడలో పదకొండు వందల మందికి మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అన్నారు. వ్యాపారంలో సంపాదించిన డబ్బు కంటే సేవలోనే తృప్తి ఉందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదవారికి సేవ చేస్తున్నానని అన్నారు. సంక్రాంతి పండుగకు మహిళలకు తనకు తోచిన విధంగా గోస్పా డు,నంద్యాల లోని నూనెపల్లె,హరిజన వాడ లో చీరెలు పంపిణీ చేశామన్నారు. పట్టణంలో మరిన్ని ప్రాంతాల్లో చీరెలు పంపిణీ చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఊహించని విధంగా పలు సేవాకార్యక్రమాలు చేస్తానని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నూనె పల్లె నాయకులు మద్దిలేటి,కృష్ణారెడ్డి,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు స్వాతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీలక్ష్మి,బాలముని, బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించిన శిల్పా మహిళా బ్యాంక్ చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి



నంద్యాల ప్రతినిధి. జనవరి 12. జనవాహిణి న్యూస్.నంద్యాల పట్టణం బొమ్మల సత్రంలో నూతనంగా శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను శిల్పా మహిళా బ్యాంక్



చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి ప్రారంభించారు. పేదింటి మహిళలు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పొంది భవిషత్తులో అర్థికంగా అభివృద్ధి సాధించాలని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణం బొమ్మల సత్రంలో ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు టైలరింగ్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలని,సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మహిళలు పాల్గొన్నారు.

# యువత వివేకానందున్ని ఆదర్శంగా తీసుకోవాలి

- జెడ్పిటిసి తిరుమల్ గౌడ్



కామారెడ్డి జనవరి 12 జనవాహిణి దోమకొండ యువత స్వామి వివేకానందున్ని ఆదర్శంగా తీసుకోవాలని దోమకొండ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ అన్నారు. శుక్రవారం దోమకొండలోని వివేకానంద జయంతి సందర్భంగా పలుగడ్డ ప్రాంతంలో ఆయన విగ్రహానికి పూలమాలవేశారు. యువత సన్మార్గంలో నడుచుకొని మంచి భవిష్యత్తుతో ఉన్నతంగా రాణించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సీతారాం మధు, నాయకులు కదిరే గోపాల్ రెడ్డి, బట్టి రాములు, సీతారాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన ఉత్సవం

- వివేకానందునికి నివాళులు.

- సాయి చందన్ కు యువజన పురస్కారం.



నంద్యాల ప్రతినిధి. జనవరి 12. జనవాహిణి న్యూస్.
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా నంద్యాల లయన్స్ క్లబ్ శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.వీ.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ,సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో బధిర టెన్నిస్ టోర్నమెంట్లలో పలు పతకాలు సాధించిన నంద్యాలకు చెందిన యువ టెన్నిస్ క్రీడాకారుడు సాయి చందన్ కు లయన్స్ క్లబ్ జాతీయ యువజన దినోత్సవ పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగం కావాలని,క్రమశిక్షణతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పీ.వీ.సుధాకర్ రెడ్డి,సోమేశుల నాగరాజు,కోశాధికారి మామిళ్ల నాగరాజు, జోన్ చైర్మన్ చంద్రమోహన్, జిల్లా క్యాబినెట్ సభ్యులు భవిరిశెట్టి శ్రీకాంత్,ఎం.పీ.వి. రమణయ్య, సీనియర్ సభ్యులు నిజాముద్దీన్, మేడా చంద్రశేఖర్,పురస్కార గ్రహీత సాయి చందన్ తల్లి కృష్ణప్రియ పాల్గొన్నారు.

# మూడవ వార్డులో 30లక్షలతో సిసి రోడ్డు పైపులైను ప్రారంభించిన...ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ



నంద్యాల ప్రతినిధి. జనవరి 12. జనవాహిణి న్యూస్.
నంద్యాల పట్టణంలోని మూడవ వార్డులో అభివృద్ధిలో భాగంగా 30లక్షల రూపాయలతో సిసి రోడ్లను నంద్యాల శాసనసభ్యులు కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిస, కౌన్సిలర్ సమ్మద్ ప్రారంభించడం జరిగింది. వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాల ఓల్డ్ టౌన్ లో ఎప్పుడు జరుగని అభివృద్ధి జరిగిందని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో 30లక్షల రూపాయలతో సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగిందని గత టిడిపి ప్రభుత్వంలో ఓట్ల కోసం మాత్రమే ఇక్కడికి వచ్చేవారిని ఎన్నడూ కూడా అభివృద్ధి చేయాలన్న ఆలోచన కూడా వారికి రాలేదని, వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మునుపు ఎన్నడు జరగని విధంగా అభివృద్ధి జరిగిందని తెలుగుదేశం నాయకులు మాత్రం అభివృద్ధి జరగలేదంటూ ప్రజలకు తప్పుడు సమాచారం అందజేయడం జరుగుతుందని ఎవరు అభివృద్ధి చేశారు ప్రజల కు తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జిలు వాటి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం




కామారెడ్డి జనవరి 12 జనవాహిణి దోమకొండ శ్రీ మార్కండేయ మందిరంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి , దోమకొండ రక్తదాతల సమూహం సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని యువతీ యువకులు పాల్గొన్నారు శుక్రవారంరోజు 20 మంది రక్తదాతలు శిబిరంలో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దోమకొండ సి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఎం చల్లా సుధాకర్ , రక్తదాత సమూహక నిర్వాహకులు బాలే సురేందర్ ,గాజులపల్లి గోపాల్ రెడ్డి , మార్కండేయ పద్మశాలి సంఘం కార్యదర్శి బొమ్మెర గంగాధర్ ,ప్రతినిధులు కుందన వినోద్ ,చాట్ల అనిల్ ,సూరం రాము , ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ ప్రమోద్ , నూర్ సింగ్ , ప్రశాంత్ పోశెట్టి ఫయాజ్ గారు పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు అధికారులు కృషిచేయాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి, జనవరి 12, జనవాహిణితెలంగాణకు హరితహారం క్రింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో హరీతహారం కార్యక్రమంపై జిల్లా అటవీ శాఖాధికారి వికాస్ మీనా తో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 , 2026 వార్షిక సంవత్సరాలలో వివిధ శాఖల ద్వారా మొక్కలు నాటుటకు లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుగుసాగాలని కోరారు. అధికారులు లక్ష్యం సాధించాలనే తపనతో కాకుండా మనస్సు పెట్టి నాటిన ప్రతి మొక్క పాడవకుండా జీవించేలా చూడాలని, ఔషధ మొక్కలు, నీడ నిచ్చే మొక్కలు, పూల మొక్కలు, రహదారుల వెంట పెద్ద మొక్కలు నాటాలని అన్నారు. 2024 సంవత్సరంలో 26 లక్షల 40 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, కాగా 2025 సంవత్సరంలో 17 లక్షల 92 వేల మొక్కలు నాటుటకు కార్యాచరణ రూపొందించామని, అదేవిధంగా 2026 నాటికి మొక్కలు నాటుటకు ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో నీటిపారుదల క్రింద బండ్ ప్లాంటేషన్, అటవీ శాఖ పరిధిలో బ్లాక్ ప్లాంటేషన్, గ్రామ పంచాయతీలు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంస్థలలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలన్నారు. ప్రధానంగా కరివేపాకు, మునగ, ఉసిరి, చింత, వెలగ వంటి మొక్కలతో పాటు తులసి, అలవీరా, రణపాల వంటి ఔషధ మొక్కలు నాటాలని కోతులు దరిచేరవని అన్నారు. కోతులు బయట సంచరించకుండా అటవీ లోపల పండ్ల మొక్కలు నాటాలని అన్నారు. యెన్.ఆర్.జి.ఎస్. క్రింద రైతులు పండ్ల మొక్కలు నాటేలా ప్రోత్సహించాలని, , ఆయిల్ ఫార్మ్ ను ప్రోత్సహించాలన్నారు. పశువులకు గడ్డి కొరకు ప్లాంటేషన్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీలలో అంతర్గత, బహిర్గత రహదారుల వెంట, మునిసిపల్ ప్రాంతాలలో మీడియన్ లో పెద్ద మొక్కలతో పాటు అందమైన పూల మొక్కలు నాటాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్లతో పాటు మునగ చెట్లు నాటాలన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డు, క్వారీలు, ఆర్టీసీ, ట్రాన్స్కో, ఆర్టీఓ తదితర అన్ని కార్యాలయాల వద్ద పద్ధతి ప్రకారం మొక్కలు నాటాలన్నారు. చెట్లు కొట్టిన, తొలగించిన వారిపై తగు చర్యలు తీసుకునెట్టామని హెచ్చరించారు. ప్రధానంగా విద్యుత్ శాఖ వారు విద్యుత్ తీగలకు కొమ్మలు అడ్డు వస్తున్నాయని చెట్లు నరుకుతున్నారని, ఇది ఎంత మాత్రం సమంజసం కాదని, ముందస్తుగా సంబంధీత అధికారులకు తెలపాలని, లేకుంటే అటవీ చట్టం, ఆర్.ఆర్. చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో డిఆర్ డిఓ సాయన్న, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, పశు సంవర్ధక అధికారి సింహ రావు, బి.సి.అభివృద్ధి అధికారి శ్రీనివాస్, కార్మిక శాఖ సహాయ కమీషనర్ సురేందర్ కుమార్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రేధర్, ఆబ్కారీ, మునిసిపల్, హార్టికల్చర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

- రక్తదాతలు మానవత్వానికి ప్రతీకలే.

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.





కామారెడ్డి జనవరి 12 జనవాహిణి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని స్వామీజీ చెప్పినట్లుగా మానవసేవయే మాధవ సేవ అని ప్రతి ఒక్కరికి కూడా ఆపదలో ఉన్న వారికి తోచిన సహాయ సహకారాలను అందించాలని అన్నారు. సిరిసిల్ల నుండి 25వ సారి రక్తదానం చేయడానికి విచ్చేసిన మోతే రాజిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రభుత్వ వైద్యశాల సూపర్ఇండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాస్ లు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు రమణ,ఎర్రం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనిల్,కిరణ్, శ్రీకాంత్ రెడ్డి,రిటైర్డ్ సహాయ ఆచార్యులు ప్రభాకర్,కృష్ణమూర్తి,ఎస్ ఆర్ కే కళాశాల ప్రిన్సిపాల్ దత్తాద్రి,నవీన్,లింగం,బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ పూర్ణిమ,అమర్ లు పాల్గొనడం జరిగింది.

# ఎస్.ఎల్.పీ పదోన్నతి ఉతర్వులను



అందజేసిన అర్జీ -3 జీ.ఎం పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన అర్జీ -3 జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. సుధాకర రావు జీ.ఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు రహన్ షరీఫ్ మరియు తాళ్ళపల్లి నారాయణ లకు %ూర్రా%/ టైం బాండ్ ప్రమోషన్స్ జీ. ఎం చేతుల మీదుగా శుక్రవారము జీ. ఎం కార్యలయము నందు జరిగిన కార్యక్రమము లో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ గారు మాట్లాడుతూ అర్జీ -3 ఏరియాలో 91 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారని వారికి వారి సంబంధిత గనులు/ విభాగాలకు ఉత్తర్వులు అందజేశామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో టైం బాండ్ ప్రమోషన్స్ అందజేస్తున్నామని అలాగే వీరికి రావలసిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకితభవంతో పనిచేయాలని తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని అలాగే భద్రత ను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అలాగే పదోన్నతులు పొందిన ఉద్యోగిని ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్. వో.టు. జీ. ఎం జీ. రఘు పతి, ఏరియా సేఫ్టీ అధికారి సి.హెచ్ వెంకట రమణ, డీ. జీ.ఎం ఐ ఈ డీ కే. చంద్ర శేకర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, సివిల్ డీ.జీ. జీ .ఎం పద్మ రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ. లక్ష్మీ నారాయణ లతో పాటు ఇతర అధికారులు పాల్గోన్నారు.

# ఘనంగాస్వామీ వివేకా నందునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినజాగృతి యువజన సంఘం



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 12 మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచరల్ల గ్రామంలో జాగృతి యువజన సంఘంఅధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ దేశానికి వివేకానందుడు చేసినటువంటి గొప్ప పనులను వారి ఆశయాలను కొనియాడారు అయితే ప్రయత్నంలో ఓడిపోవచ్చు కానీ ప్రయత్నించడంలో ఓడిపోకూడదు యువతకు రాబోయే తరాలకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడు అని శాంతికి మార్గం కూడా వివేకానందుడు అని చెప్పుకొచ్చారు ఇటి కార్యక్రమంలోవైస్ ప్రెసిడెంట్ జి .కృష్ణ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ .నారాయణ .మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి కిష్టయ్య .ఈసా. మాజీ జాగృతి అధ్యక్షులు కే అంజనేయులు జి లక్ష్మయ్య బి .రాజు జె .నవీన్ బోయిని శ్రీను డి .లక్ష్మణ్ జయవర్ధన్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘన నివాళులు






పటాన్చెరు జనవరి 12 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)ఃబీసంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

స్వామి వివేకానందుని జయంతిని ప్రతి ఏడాదీ జనవరి 12న 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుకొంటున్నాం. అని ఆయన అన్నారు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నిస్వార్థపరులూ, మానవ సేవకు కట్టుబడి ఉండేవారిని యువతరాన్నికి ఆదర్శమని అన్నారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిర్భాగ్యులకు సేవ చేయడం అంటే దేవునికి నిజ మైన సేవ చేసినట్లని ఆయన అన్నారు బ్రహ్మేంద్ర గౌడ్ మాట్లాడుతూ మాతృభూమికి, ప్రజానీకానికి సేవ చేసేందుకు దేశంలోని యువత దృఢ సంకల్ప శక్తిని కలిగి ఉండాలని అన్నారు మంద రమేష్ మాట్లాడుతూ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడని యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బాలరాజ్ వీరస్వామి శ్రావణ్ భరత్ భాస్కర్ అనిల్ నిఖిల్ గౌడ్ శివ అరుణ్ రాహుల్ వికాస్ రోహిత్ నవీన్ నాని బాలేష్ సర్వేశ్ తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ఘన నివాళులు



పటాన్చెరు జనవరి 12 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)ఃబీ సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని

దాది గూడెం గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది జన్మదిన సందర్భంగా దాది గూడెం గ్రామంలో వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు యువతకు స్ఫూర్తి దాత భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది మరియు అక్షింతలు వితరణ కార్యక్రమం జై శ్రీరామ్ దాదిగూడెం రాంనగర్ కాలనీ గ్రామాలలో అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర పూజిత అక్షంతల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో గ్రామం లో శ్రీరామ భక్తులు గ్రామ పెద్దలు యువకులు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది శ్రీరామ జయరామ అనే నామస్మరణతో గ్రామంలోని ప్రతి గడపగడపకు వెళ్లి శ్రీరాముని పూజిత అక్షంతలను ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట గ్యాంగ్ లో సర్పంచ్ భర్త...!!

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

## 11 మంది అరెస్ట్

## నగదు కారు సెల్ ఫోన్ ల స్వాధీనం

## కొంశ ట్ పల్లి ఫామ్ హౌస్ లో ఘటన



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 12 (జన వాహిని న్యూస్): అది ప్రభుత్వ మిగులు భూమి. జీవన ఉపాధి కోసం అప్పట్లో ఆ గ్రామ ప్రస్తుత సర్పంచ్. తోపాటు ఆమె భర్తకు అధికారులు ప్రభుత్వమే కేటాయించారు. అదే ఆయనకు వరమైంది. ఆ భూమి జాతీయ రహదారికి దగ్గరలో ప్రాజెక్టుకు చేరువలో ఉండడంతో ఆ భూమిలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మార్చారు. సర్పంచ్ భర్త దర్జాగా ప్రభుత్వ మిగులు భూమిలో షెడ్ నిర్మించి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసు బృందం మెరుపు దాడి చేసి భారీగా నగదు మొబైల్స్ కారు స్వాధీనం చేసుకొని సర్పంచ్ భర్తతో సహా 11 మందిని అరెస్టు చేశారు ఈ సంఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని కొంశట్ పల్లి గ్రామంలోని ఫామ్ హౌస్ లో జరిగింది టాస్క్ ఫోర్స్ బృందం కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందం పేకాట ఆడుతున్న ఫామ్ హౌస్ పై గురువారం రాత్రి దాడి చేసింది. ఈ దాడిలో 11 మంది నిందితులను టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందం పట్టుకుంది టాస్క్ ఫోర్స్ బృందంలో మరుపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తో పాటు టాస్క్ ఫోర్స్ ఇంచార్జి ప్రశాంత్ వర్ధన్ పేకాట ఆడుతున్న ఫామ్ హౌస్ లోని స్థావరంపై దాడి చేసిన వారిలో ఉన్నారు పేకాట కార్డులతో పాటు రెండు లక్షల 32 వేల రెండు వందల డెబ్బై రూపాయలు 11 సెల్ ఫోన్ లు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు వాటిని మర్పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు సర్వే నంబర్ 303 లో ఆ గ్రామ సర్పంచ్ ఆమె భర్తకు ఐదు ఎకరాల ప్రభుత్వ మిగులు భూమి ఉంది అందులో ఒక షెడ్డు నిర్మాణం చేసి రోజు పేకాట ఆడిస్తున్నట్లు పోలీసులు పక్క సమాచారం ఉంది పేకాట రాయుళ్లకు ఆట ఆడుతున్నంత సేపు సకల సౌకర్యాలు కల్పిస్తూ వారిని పేకాట వైపు ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది ఫలితంగా ఫామ్ హౌస్ యజమాని సర్పంచ్ భర్తకు భారీగా నజరానా పేకాట రాయుళ్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది కాగా పేకాట ఆడుతూ పట్టుబడిన వారి వివరాలను మర్పల్లి పోలీసులు వెల్లడించవలసి ఉంది తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ అనిచివేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వడంతో గత కొంతకాలంగా పోలీసులు ఫామ్ హౌస్ లపై అనుమానితులపై నిఘా వేసి దాడులు నిర్వహిస్తున్నారు గత వారం రోజుల క్రితం జాతీయ రహదారి నుంచి ఇది ప్రాంతం గుండా కొంత గంజాయిని కారులో తరలిస్తుండగా వాహనాల తనిఖీ లో భాగంగా పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తుంది ఈ విషయమై సోషల్ మీడియాలో ఒక ఫోటో వైరల్ అయినట్లు విశ్వసనీయ సమాచారం.....

# రైతులు చేసిన ఎఫ్ లైన్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్**






కామారెడ్డి, జనవరి12 జనవాహిణి
మీసేవ, ఆన్లైన్ ద్వారా రైతులు చేసిన ఎఫ్ లైన్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన కార్యాలయంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఎఫ్ లైన్ ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి. పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి. ఎన్ని ఫిర్యాదులు పూర్తయ్యాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా సర్వే అండ్ రికార్డ్ డిపార్ట్మెంట్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు సాయి భుజంగరావు, సంతోష్, రాము, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు, మండలాల సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఊరికెళ్తున్నారా... జాగ్రత్త !

**అనుమానస్పద వ్యక్తులతో జాగ్రత్త.**

**దగ్గరలోని పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చి ఉరెళ్ళలి**




కరీంనగర్:చిగురుమామిడి
(జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల బాబు )
చిగురుమామిడి సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు బంధువుల ఇండ్లకు విహార యాత్రలకు వెళ్లే వారు దగ్గరలో ని పోలీస్ స్టేషన్లకు సమాచా రం ఇచ్చి ఊరెళ్ళాలని . ఈ సందర్భంగా పోలీసు ల సలహాలు సూచనలు తప్పకుండా పాటించి దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు వెండి ఆభరణాలు డబ్బులు బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోంవలని సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిదని తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటి పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. మీ గ్రామం పట్టణం కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని డయల్ 100కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ కాల్ చేయలని అన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 161 వ జన్మదిన వేడుకలు




కామారెడ్డి, జనవరి 12, జనవాహిణి భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచం నలుదిశలా చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 161 వ జన్మదినం సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతను ఉత్తేజితులను చేసి మార్గ నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి జన్మ దినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే యోగాను సైతం ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులకు వివేకానంద సాహిత్యం పుస్తకం, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు వంద మంది యువతీ యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, ఆర్కే కళాశాల కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ లు టార్గెట్ నెలాఖరు లోగా పూర్తి చేయాలి

**- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్**



కామారెడ్డి , జనవరి 12 జనవాహిణి
జిల్లాలో భారత ఆహార సంస్థ(ఎఫ్సీఐ)కి రైస్ మిల్లర్ లు ఇవ్వాల్సిన బియ్యం టార్గెట్ నెలాఖరు లోగా పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి లోని రైస్ మిల్లు ను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
రైస్ మిల్లుల యజమానులు రోజువారి లక్ష్యాలు చేయాలన్నారు. లక్ష్యాలు పూర్తి చేయని మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లక్ష్యం పూర్తి చేయని మిల్లులను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు ,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్, రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడు




జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 12మహబూబ్నగర్ జిల్లా మహమ్మదా బాద్ మండలపరిధిలోనేడు స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమములో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ %జు%.రాములు గారు మాట్లాడుతూ దేశానికి ఎంతో సేవ చేసినటువంటి వ్యక్తి స్వామి వివేకానందుడు ముఖ్యంగా యువత మంచి మార్గంలో నడవాలని ధర్మాన్ని రక్షించాలని అది మనల్ని రక్షిస్తుందని ధర్మం కోసం పాటుపడలనేవుదేశంతో ప్రజానీకానికి శాంతి బోధించిన వ్యక్తి శాంతికి మార్గాన్నిచ్చిన స్వామి వివేకానందుడు కాబట్టి యువత వివేకానందుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే దిశగా నడవాలని ఈయన కోరారు. మాజీ సర్పంచ్ రాంలాల్ కో ఆప్షన్ %ణతీ.ాఎ%,రహీం %వీణ%.ఫజల్ ,బాషా, షఫీ ఇమ్రాన్ భరత్ , అరుణ్ యాదయ్య వెంకటయ్య మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి శానిటరీ ఇన్స్పెక్టర్ మృతి



పెద్దపల్లి: రామగిరి బీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) సెంటినర్ కాలనీ కి చెందిన సానిటరీ ఇన్స్పెక్టర్ బి.ఎస్.ఆర్ ఆంజనేయులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్జీ-3 డివిజన్ సివిల్ విభాగంలో ఆయన పనిచేస్తున్నాడు. సీటు-191 క్వాటర్ లో నివాసం ఉండే ఇతను గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలో గోదావరిఖని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈయన భార్య బోడ పద్మ రత్నాపూర్ వార్డు సభ్యురాలు. ఈయన అంత్యక్రియలు కోదాడ ప్రాంతంలోని ఆయన స్వగ్రామంలో నిర్వహించారు. కరోనా సమయంలో కాలనీలో ఈయన ఎన్నో సేవలు అందించారు. ఈయన మృతి పట్ల ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఎస్ఓటు జీఎం గుంజపడుగు రఘుపతి, సివిల్ డీజీఎం పివిఎన్ పద్మరాజు, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి,ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్,స్థానిక యూనియన్ నాయకులు మిర్యాల రాజీరెడ్డి, నాగేల్లి సాంబయ్య, బత్తుల రమేష్, అల్లే%శీ%కి. రామారావు, ఎండీ. రహీముద్దీన్, డివైపీఎం ముప్పిడి రవీందర్ రెడ్డి సివిల్ సూపర్వైజర్లు బెల్లం శ్రీనివాస్,ఎండీ. యాకుబ్ పాషా,అశోక్, సివిల్ కాంట్రాక్టర్ మాటేటి మధునయ్య తదితరులు సంతాపం వెలబుచ్చారు.

# ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న మంత్రివర్యులకు స్వాగతం



పెద్దపల్లి: రామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) తేది:13-01-24-శనివారం ఉదయం మన ప్రియతమ నాయకులు, గౌరవ ఐటి శాఖ మంత్రివర్యులు, శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు మన కల్వచర్లకు వస్తున్నారు.?? ఉదయం 8 గంటలకు నూతన గ్రామపంచాయతీ కార్యాలయం, తదుపరి పల్లె దవాఖాన ప్రారంభిస్తారు.??
కావున గ్రామ ప్రజలు అందరూ ఉదయం 8:00%ఖఎ% గంటలకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.
ఇట్లు
గంట పద్మా వెంకటరమణారెడ్డి సర్పంచ్ , కల్వచర్ల

# కోణార్క్ ఎక్స్ ప్రెస్ లో గంజాయి పట్టివేత....

## నలుగురు నిందితుల అరెస్ట్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 12 (జనవాహిని న్యూస్): అక్రమ రవాణాకు మార్గాలు ఎన్నో అన్నట్లు... ఈసారి అక్రమ గంజాయి రవాణాకు నిందితులు కొత్త మార్గాన్ని ఎన్నుకున్నారు. అధికారుల కళ్ళు గప్పి అతి సులువుగా భారీ ఎత్తున గంజాయి రవాణాకు పథక రచన చేశారు. వారి పథకాన్ని ఎక్సైజ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ చాక్య చక్యంగా తిప్పి కొట్టాయి రైల్లో అక్రమంగా రవాణా చేస్తున్న భారీ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు నలుగురు నిందితులను అరెస్టు చేశారు ఈ సంఘటన వికారాబాద్ రైల్వే స్టేషన్ లో శుక్రవారం జరిగింది గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన నమ్మతగిన సమాచారం మేరకు ఎక్సైజ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్లో తనిఖీ నిర్వహించారు హైదరాబాద్ నుంచి ముంబాయి వెళ్లే కోణార్క్ ఎక్స్ ప్రెస్ ను వికారాబాద్ రైల్వే స్టేషన్ లో ఆపి తనిఖీ నిర్వహించారు అధికారులకు ప్రయాణికులకు అనుమానం రాకుండా దుప్పట్లో గంజాయి పొట్లాలను పెట్టి నలుగురు వ్యక్తులు మహారాష్ట్రకు గంజాయిని రవాణా చేయడానికి ప్రయత్నం చేశారు విశ్వసనీయ సమాచారం మేరకు రైల్లో తనిఖీలు నిర్వహించగా 77 కిలోల గంజాయి పట్టుబడింది ఈ కేసుకు సంబంధించి నలుగురు నిందితులు లడ్విన్ ఆనంద్ మున్నా వర్ధన్ అజిత్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు గతంలో విదేశీ మద్యాన్ని రైల్లో రవాణా చేస్తుండగా ఇదే తరహా ముఠా మద్యంతోపాటు పట్టుబడిందని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిఐ రాజేంద్రప్రసాద్ ఎక్సైజ్ సీఐ లు రఘువీరా ధనవంత్ ఎస్సైలు కోటేశ్వరరావు రఘువర్ధన్ పోలీసులు రవి కిరణ్ హనుమంతులు పాల్గొన్నారు గంజాయి మద్యం బియ్యం రైల్లో అక్రమ రవాణా పై గట్టి నిఘా వేశామని వారు తెలియజేశారు

# అక్రమ మట్టి రవాణాపై చర్యలేవి? రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

## -నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్న రెవిన్యూ శాఖ



పటాన్చెరు జనవరి 12

(జనవాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్)–: పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండల పరిధిలోని పెద్దమ్మ గూడెంసర్వేనెంబర్ 1002లో అక్రమ మట్టి తరలింపుపై చర్య లు తీసుకోవాలని రెవెన్యూ అధికారికి బిజెపి నాయకులు రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టిని ఫంక్షన్ హాల్కు తరలిస్తున్న రెవిన్యూ అధికారులు మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తురని బిజెపి నాయకులు ప్రతాప్ రెడ్డి ప్రజాపక్షాన ఆగ్రహం వ్యక్తం చేశారు . ఉట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న ఫంక్షన్ హాల్ కు అక్రమంగా సుమారు మూడు వేల ట్రిప్పుల మట్టిని పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్ర మంగా రవాణా చేసిన పట్టించుకునే నాథుడే లేడని,రె వెన్యూ అధికారికి మరియు ఆర్ఐ జయప్రకాష్ నారా యణకు తెలుపగా మాకు ఎటువంటి సంబంధం లేదని అన్నారని తెలిపారు.వెంటనే స్పందించి తాసిల్దార్ జెసిబి ట్రాక్టర్ పైన తగు చర్యలు తీసుకోవాలని వీటికి సంబం ధించిన వారిపై అధికార పరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు ప్రతాప్ రెడ్డి మీడియాప్రతి నిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు లు రాజిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దోమడుగు ర మేష్, సీతా వెంకటేష్, రాజు, వీరేష్, అశోక్ తదితరులు పా ల్గొన్నారు.


# అయోధ్య సీతా రాముల వారి అక్షింతలు జిల్లెల్లగడ్డలోకి

## జిల్లెలగడ్డ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి

(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్)
హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ గ్రామంలో అయోధ్య సీతా రాములవారి అక్షింతలు రామసేతు బృందంతో రావడం జరిగింది.
అట్టి అక్షింతలు మన గ్రామంలో శనివారం 13 .1.2024 రోజున ఉదయం 8.00గంటలకు ఇంటింటికి పంపిణీ కార్యక్రమం లో భాగంగా
మన గ్రామ ప్రజలు మన హనుమాన్ ఆలయం దగ్గర అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల అక్షింతలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని 22 జనవరి 2024న అయోధ్య సీతారాముల వారికి అక్షింతలు మన రాములోరి దేవాలయాలలో వేయవలసిందిగా జిల్లెల్లగడ్డ సర్పంచ్
శ్రీ లావుడియా స్వరూప లింగయ్య నాయక్ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ.



(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్)
హుస్నాబాద్ పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ అయిందని పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతిలో మొత్తం సీట్లకు గాను ప్రవేశ పరీక్ష ఉంటుందని మరియు 7,8,9,10 వ తరగతిలో వివిధ కారణాలతో వెళ్లిపోయిన విద్యార్థుల స్థానంలో ఖాళీ అయిన సీట్లను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసి భర్తీ చేస్తామని తెలిపారు కావున విద్యార్థులు దరఖాస్తులను ఈనెల 12వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు దీనికి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఏప్రిల్ ఏడవ తేదీన ఉంటుందని అన్నారు. ఈ యొక్క అవకాశాన్ని విద్యార్తులు వినియోగించుకోవాల ని ప్రిన్సిపల్ గారు తెలియచేశారు.

# వికారాబాద్ డైట్ లో డి ఈ ఈ కోర్స్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 12 (జనవాహిని న్యూస్):ఉమ్మడి రంగారెడ్డి ,మేడ్చల్ , వికరాబాద్ జిల్లా లోని ప్రభుత్వ ,ప్రైవేటు కళాశాలలలో డి.ఈ.ఈ.సెట్ 2023- 25 రెండు సంవత్సరముల కోర్సులో చేరాడనికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కాని వారికి మరోసారి 17-01-2024 న డైట్ కాలేజీ వికారాబాద్ లో సర్టిఫికెట్స్ వెరిఫికేసన్ చేయబ డునని, 18-01-2024 నుంచి 22-01-2024 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని , 25-01-2024 న సీట్లు కేటాయిస్తారని కె.రా మచారి. ప్రిన్సిపాల్ డైట్ వికారాబాద్ తెలిపినారు. 26-01-2024 నుంచి 29-01-2024 వరకు ఫీజు చెల్లించి, అలాట్మెంట్ లెటర్ తొ సీటు అలాట్ అయిన కళాశాలలో ఒరిజినల్ ధృవపత్ర లను కళాశాలలొ సమర్పించి రిపోర్ట్ చేయాలని కె.రామచారి . ప్రిన్సిపాల్ గవర్నమెంట్ డైట్ రంగారెడ్డి జిల్లా వికారబాద్ తెలిపినారు .


# దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

## ఒప్పంద ఉద్యోగులకు కమిషనర్ హెచ్చరిక

విజయవాడ,జనవరి12(ఆర్ఎన్ఎ): వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం దళారులు ప్రలోభాలకు గురిచేస్తున్నారని.. వారిని నమ్మొద్దని.. ఈ విషయంపై వస్తున్న వదంతులను కూడా నమ్మొద్దని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జే.నివాస్ ప్రకటించారు. శుక్రవారం నాడు తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఒప్పంద ఉద్యోగుల నుంచి దళారీలు డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చిందని చెప్పారు. ఇలాంటి వదంతులను ఒప్పంద ఉద్యోగులు నమ్మొద్దని, ఎవరికైనా లంచం ఇచ్చినా, తీసుకున్నా ఇరువురూ శిక్షార్హులే అవుతారన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఒప్పంద సిబ్బందిని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 21వ తేదీన ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. అనంతరం సంబంధిత ఒప్పంద సిబ్బందికి చెందిన వివరాలను ఆర్థిక శాఖ వెబ్సైట్లో పొందుపరిచే ప్రక్రియ ఇంకా కొనసాగుతోందన్నారు. ఈ ప్రక్రియ ఒకవైపు కొనసాగుతుండగా కొంతమంది దళారులు ఒప్పంద ఉద్యోగులను ప్రలోభ పరుస్తున్నారని వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సజావుగా, సక్రమంగా కొనసాగుతోందని జే.నివాస్ తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి గుడిని ధ్వంసం చేసిన ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

## మంగంపేట గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేత



పటాన్చెరు జనవరి 12 (జనవాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్) సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని జిన్నారం మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో ని 55 సర్వేనెంబర్ లో గల వెంకటేశ్వర స్వామి గుడిని ధ్వంసం చేసిన ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని మంగంపేట గ్రామస్తులను అందరం కలిసి కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది వెంటనే చర్యలు తీసుకోవాలని మంగంపేట గ్రామస్తులు కలెక్టర్ ను కోరడం జరిగింది కలెక్టర్ సానుకూలంగా స్పందించిందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు భారీ ఎత్తున పాల్గొని కలెక్టర్కు వినతి పత్రం అందజేయడం జరిగింది తక్షణమే ఆ కంపెనీపై చర్య తీసుకోవాలని పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కూల్చి వేయడం పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు విన్నవించుకోవడం జరిగింది

# ప్రభుత్వ భూమి నుండి అక్రమ మట్టి తరలింపును పట్టించుకోండి మహాప్రభు అంటూ

## -రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేత





పటాన్చెరు జనవరి 12 (జన వాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్)–బీజిన్నారం పరిధిలోని పెద్దమ్మ గూడెం 1002 సర్వేనెంబర్ భూమిలోని గత 5, 6 రోజుల నుండి రాత్రి పగలు తేడా లేకుండా ఊట్ల గ్రామపంచాయతీకి చెందిన ఫంక్షన్ హాల్ కి అక్రమంగా మట్టి రవాణా చేయడం జరుగుతుంది ఇట్టి విషయాన్ని రెవెన్యూ అధికారులకు వివరించిన ఫలితం లేకుండా పోయింది, ఏ అధికారి మమ్మల్ని ఏమి చేయలేరని యధావించగా అక్రమంగా మట్టిరవాణా చేయడం జరుగుతుంది ఈ విషయాన్ని రెవిన్యూ అధికారులకు ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోవడంలేదని జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాపరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రెవిన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది లేనియెడల కలెక్టర్ కి తెలియజేయడం జరుగుతుందని తెలపడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి బిజెపి జిల్లా సీనియర్ నాయకులు దోమడుగు రమేష్ జిన్నారం బీజేపీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి సుధాకర్, వెంకటేష్, ఎల్లన్న గారి వెంకటేష్, ఎర్రంతా గారి అశోక్, సీత రాజు, కొనే సంతోష్, వీరేష్, అశోక్,ఈడిగని రాజు, లడ్డు, ఆంజనేయులు, మధు,తదితరులు పాల్గొన్నారు.

# నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం..



నందవరం. జనవరి 12. జనవాహిణి న్యూస్.బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి కొరకు, ముంబై వాస్తవ్యులు కీర్తిశేషులు జె.హనుమంత గారి జ్ఞాపకార్థం వారి భార్య జానకి బండారి మరియు కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు ఒక లక్ష రూపాయల నగదును ఆలయ కార్యనిర్వహణాధికారి గారికి అందించారు.




## మల్టీ, ఇండెక్స్ మ్యూచువల్ ఫండ్ ఎన్ఎఫ్ఓలు..

%ఆరు మ్యూచువల్ ఫండ్ లు లేదా కొత్త ఫండ్ ఆఫర్‌లు ఈ వారం సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ కానున్నాయి. బరోడా బీఎన్పీ పారిబాస్ నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్, డీఎస్పీ మల్టీక్యాప్ ఫండ్, జెరోధా నిఫ్టీ రేట్ లిక్విడ్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉన్నాయి.

బంధన్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్, మిరే అసెట్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్, డీఎస్పీ నిఫ్టీ హెల్త్‌కేర్ ఈ వారంలో సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవనున్నారు.

బరోడా పారిబాస్ నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్ అనేది నిఫ్టీ 50 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను ప్రతిబింబించే/ట్రాకింగ్ చేసే ఓపెన్-ఎండ్ పథకం. పథకం యొక్క సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. ఇది జనవరి 22న ముగియనుంది. ఫండ్ నీరజ్ సక్సేనా నిర్వహిస్తారు. కనీస పెట్టుబడి మొత్తం రూ. 5,000 పెట్టుబడి పెట్టొచ్చు. నెలవారీ కోసం కనీస పెట్టుబడి మొత్తం రూ. 500 పెట్టుబడి పెట్టింది.




## ఊహించినట్టుగానే జరిగింది.

### - భారీగా తగ్గిన విప్రో లాభాలు!




దేశంలో పెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన విప్రో ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాలలో తీవ్రంగా నిరాశపరిచింది. విశ్లేషకులు ఊహించినట్లుగానే లాభాల క్షీణత నమోదైంది.ఉద్యోగుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది.2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (క్యూ3) ఫలితాలను విప్రో తాజాగా వెల్లడించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 3,065 కోట్లతో పోలిస్తే కన్సాలిడేటెడ్ నికర లాభం రూ. 2,700 కోట్లకు తగ్గిందని కంపెనీ నివేదించింది. అంటే దాదాపు 12 శాతం తగ్గింది. ఈ లాభాల క్షీణత విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే ఉండటం గమనార్హం.క్యూ3 హైలైట్స్:

గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.23,229 కోట్లతో పోలిస్తే ఈ త్రైమాసికంలో ఏకీకృత విక్రయాలు రూ.22,205 కోట్లుగా ఉన్నాయి.

సేవల శాతం ప్రకారం ఆఫ్‌షోర్ ఆదాయం 59.8 శాతంగా ఉంది.

డాలర్ ఆదాయం 2.66 బిలియన్ డాలర్లు

ఆపరేటింగ్ మార్జిన్ వరుసగా 11 బేసిస్ పాయింట్లు తగ్గి 16 శాతంగా ఉంది.

మొత్తం బుకింగ్‌లు 3.8 బిలియన్ డాలర్లు

అట్రిషన్ (ఉద్యోగుల వలసలు) 14.2 శాతంగా ఉంది

విప్రో ఒక్కో షేరుకు రూ.1 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. జనవరి 24ని అదే రికార్డు తేదీగా నిర్ణయించింది. ఫిబ్రవరి 10న లేదా అంతకు ముందే మధ్యంతర డివిడెండ్‌ను చెల్లిస్తామని తెలిపింది. కాగా వచ్చే త్రైమాసికం (క్యూ4)లో ఐటీ సేవల వ్యాపార విభాగం నుంచి 2,615 మిలియన్ డాలర్ల నుంచి 2,669 మిలియన్ డాలర్ల వరకు రాబడి ఉంటుందని విప్రో అంచనా వేస్తోంది. సిబ్బంది నియామకాలు, వ్యాపార కార్యకలాపాలలో తమ పెట్టుబడులు కొనసాగుతాయని విప్రో సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ థియరీ డెలాపోర్టే వెల్లడించారు.

సేవల శాతం ప్రకారం ఆఫ్‌షోర్ ఆదాయం 59.8 శాతంగా ఉంది.

డాలర్ ఆదాయం 2.66 బిలియన్ డాలర్లు

మొత్తం బుకింగ్‌లు 3.8 బిలియన్ డాలర్లు

అట్రిషన్ (ఉద్యోగుల వలసలు) 14.2 శాతంగా ఉంది.

# కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు లాభమేనా?

చేతిలో డబ్బు అవసరం లేదు.. నచ్చిన వస్తువును క్షణాల్లో కొనొచ్చు.. క్రెడిట్ కార్డు ఉంటే ఇదంతా సాధ్యమే. ఇప్పుడు పరిస్థితులు మరీ మారిపోయాయి. బ్రాండ్లంటే ఇష్టం ఉన్న వారిని లక్ష్యంగా చేసుకొని, కార్డులు ప్రత్యేకంగా వస్తున్నాయి.కొత్త భారతంలో మారుతున్న ప్రజల అవసరాలకు తగ్గట్లుగా క్రెడిట్ కార్డు సంస్థలూ వినూత్న ఆవిష్కరణలతో వస్తున్నాయి. ఆకర్షణీయమైన రాయితీలను తీసుకొస్తున్నాయి. గతంతో పోలిస్తే.. వ్యక్తిగత అవసరాలకూ ప్రాధాన్యం ఇస్తున్నాయి. అందుకే కో-బ్రాండెడ్ కార్డులు ఇప్పుడు ఎంతో ఆదరణ పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో వీటిని ఎంచుకోవడం వల్ల లాభాలేమిటి? తీసుకునేటప్పుడు చూడాల్సిన అంశాలేమిటి? తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

మన దేశంలో దాదాపు 9.4 కోట్ల క్రియాశీల క్రెడిట్ కార్డులు ఉన్నాయి ఈ సంఖ్య వేగంగా పెరుగుతూనే ఉంది. కార్డులతోపాటు, అవి అందిస్తున్న ప్రయోజనాలూ మారుతూనే ఉన్నాయి. క్రెడిట్ కార్డు వినియోగదారులూ, బ్రాండ్ల మధ్య ఒక బలమైన వ్యాపార భాగస్వామ్యాన్ని సృష్టించేందుకు కో-బ్రాండ్ కార్డులు దోహదం చేస్తాయి.

జీవనశైలి ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రత్యేకమైన రాయితీలు, ప్రయోజనాలూ కోరుకునే వారికి ఇప్పుడు ఇవి తప్పనిసరి ఎంపికగా మారిపోయాయి. మీరూ కొత్తగా కో-బ్రాండెడ్ కార్డు కోసం చూస్తుంటే.. వీటిని సరిగా అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి.

**అవసరాల మేరకు..**

కో-బ్రాండెడ్ కార్డుల ప్రధాన ప్రయోజనాల్లో రివార్డులు అందించడం ఒకటి. ప్రధానంగా తమతో ఒప్పందం ఉన్న బ్రాండ్లకే ఇవి పరిమితం చేస్తాయి కార్డు సంస్థలు. ఉదాహరణకు ఒక కార్డు సంస్థ ఒక విమానయాన సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది అనుకుందాం. ఆ విమాన సంస్థ టిక్కెట్లు బుకింగ్ చేసుకున్నప్పుడే రాయితీలు, ఇతర ప్రయోజనాలూ అందుతాయి. కొన్ని రిటైల్



సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటాయి. అక్కడ కొనుగోళ్లు చేసినప్పుడే నిర్ణీత ప్రయోజనాలు అందిస్తాయి. కాబట్టి, మీ అవసరాలేమిటి? వాటికి అనుగుణంగా ఉన్న కార్డు ఏమిటి? అనేది చూసుకోవాలి. దాన్ని ఎంత తరచుగా మీరు ఉపయోగిస్తారు అన్నదీ ఇక్కడ కీలకమే. కొన్ని కార్డులు వినియోగదారులకు ప్రత్యేక సేవలనూ అందిస్తుంటాయి. వీటినీ గమనించాలి.

**రాయితీలు..**

కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను తీసుకున్నప్పుడు తొలి ఏడాదిలో ఎలాంటి వార్షిక రుసుములు వసూలు చేయవు. నో-కాస్ట్ ఈఎంఐ లేదా గణనీయమైన రాయితీలను అందిస్తుంటాయి. అదనంగా భాగస్వామ్యం ఉన్న బ్రాండ్ల కొనుగోళ్లకు ప్రత్యేకమైన తగ్గింపులు, నగదు వెనక్కిలాంటి ప్రోత్సాహకాలు అందిస్తుంటాయి. ఇతర సంస్థల ఉత్పత్తులు కొనుగోలు చేసినప్పుడు ఎలాంటి ఖర్చులుంటాయి అనేది చూసుకోవడం తప్పనిసరి.

**సరైన కార్డునే..**

సాధారణ క్రెడిట్ కార్డులతో పోలిస్తే ఈ తరహా కార్డులు అందించే ప్రయోజనాలు కాస్త అధికంగానే ఉంటాయి.




# కోహ్లి రీఎంట్రీ.. అతడిపై వేటు!

## సంజూకు మొండిచేయే..

అఫ్గనిస్తాన్‌తో సిరీస్ ద్వారా అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి పునరాగమనం చేయనున్నాడు.వ్యక్తిగత కారణాల దృష్ట్యా తొలి మ్యాచ్‌కు దూరమైన ఈ రన్‌మెషీన్.. ఇండోర్‌లో రెండో టీ20కి అందుబాటులోకి రానున్నాడు. ఈ విషయాన్ని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా ప్రకటించాడు.కోహ్లి రాక.. వేటు ఎవరిపై? మరి.. సీనియర్ ప్లేయర్, స్టార్ బ్యాటర్ కోహ్లి తిరిగి టీ20 జట్టుతో చేరితే ఎవరిపై వేటు పడనుంది?! మొహాలీ వేదికగా అఫ్గన్‌తో జరిగిన తొలి టీ20లో రోహిత్ శర్మతో పాటు శుబ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేసిన విషయం తెలిసిందే.

లెఫ్టాండర్ యశస్వి తిరిగి వస్తే లెఫ్ట్- రైట్ కాంబినేషన్ కోసం రోహిత్‌కు జోడీగా యశస్వి జైస్వాల్‌ను ఆడిస్తామని ద్రవిడ్ ముందే చెప్పినప్పటికీ.. గజ్జల్లో గాయం కారణంగా జైస్వాల్ సెలక్షన్‌కు అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో గిల్‌ను అదృష్టం వరించింది.

మరోవైపు.. కోహ్లి గైర్హాజరీలో హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మకు వన్‌డౌన్‌లో ఆడే అవకాశం దక్కింది. సాధారణంగా తిలక్ బ్యాటింగ్ ఆర్డర్‌లో నాలుగో స్థానంలో వస్తాడు. అయితే, తొలి టీ20లో మాత్రం అతడు టాపార్డర్‌కు ప్రమోట్ అయ్యాడు. తిలక్ వర్మ సైతం..

ఇక ఈ మ్యాచ్‌లో గిల్‌తో సమన్వయలోపంతో రోహిత్ శర్మ రనౌట్(డక్) కాగా.. గిల్ 12 బంతుల్లోనే 23 పరుగులతో రాణించాడు. తిలక్ వర్మ సైతం 22 బంతుల్లో 26 రన్స్ సాధించాడు. ఇలా వీరిద్దరు తమ వంతు బాధ్యతను చక్కగానే పూర్తి చేశారు.

అయితే.. అఫ్గనిస్తాన్‌తో రెండో టీ20కి కోహ్లితో పాటు.. ఒకవేళ యశస్వి జైస్వాల్ కూడా అందుబాటులోకి వస్తే వీళ్లిద్దరిలో ఒకరిపై వేటు పడటం ఖాయం. ముఖ్యంగా వీరిద్దరి రాకతో గిల్‌కే ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. ఎందుకంటే.. ఓపెనర్‌గా యశస్వి, వన్‌డౌన్‌లో కోహ్లి ఆడితే.. బ్యాటింగ్ ఆర్డర్‌లో మిగిలిన ఏ స్థానంలో గిల్ బ్యాటింగ్ చేసే అవకాశం లేదు.

# గప్టిల్ రికార్డు బద్దలు కొట్టిన బాబర్ ఆజం..

## మిగిలింది రోహిత్ శర్మనే!




పాకిస్తాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20లలో అత్యధిక పరుగులు సాధించిన మూడో బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు.

తద్వారా కివీస్ బ్యాటర్ మార్టిన్ గప్టిల్‌ను అధిగమించాడు.

కెప్టెన్సీకి గుడ్‌బై

టీమిండియా స్టార్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మల తర్వాతి స్థానాన్ని ఆక్రమించాడు. న్యూజిలాండ్‌తో తొలి టీ20 సందర్భంగా బాబర్ ఆజం ఈ ఘనత సాధించాడు. కాగా వన్డే వరల్డ్‌కప్-2023లో పేలవ ప్రదర్శన తర్వాత పాక్ కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పిన బాబర్ ప్రస్తుతం కేవలం ఆటగాడిగానే కొనసాగుతున్నాడు.ధనాధన్ ఇన్నింగ్స్

ఈ క్రమంలో టీ20 కొత్త సారథి షాహిన్ ఆఫ్రిది సారథ్యంలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన పాక్ జట్టులో భాగమయ్యాడు ఈ రైట్‌హ్యాండ్ బ్యాటర్. ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో బ్యాటింగ్ చేసిన బాబర్ 35 బంతులు ఎదుర్కొని 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 57 పరుగులు సాధించాడు.

గప్టిల్ రికార్డు బద్దలు

ఈ నేపథ్యంలో బాబర్ ఆజం అంతర్జాతీయ టీ20లలో 3538 పరుగులు పూర్తి చేసుకున్నాడు. అత్యధిక పరుగుల వీరుల జాబితాలో మార్టిన్ గప్టిల్‌ను దాటి మూడోస్థానానికి ఎగబాకాడు. త105వ మ్యాచ్ సందర్భంగా ఈ ఘనత సాధించాడు. ఇక ఈ లిస్టులో విరాట్ కోహ్లి అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా బాబర్ ఇంకో 316 పరుగులు సాధిస్తే రోహిత్‌ను కూడా దాటేస్తాడు!

అంతర్జాతీయ టీ20లలో అత్యధిక పరుగులు సాధించిన టాప్-5 క్రికెటర్లు:

1. విరాట్ కోహ్లి(ఇండియా)- 115 మ్యాచ్‌లలో- 4008 రన్స్
2. రోహిత్ శర్మ(ఇండియా)- 148 మ్యాచ్‌లలో- 3853 రన్స్
3. బాబర్ ఆజం(పాకిస్తాన్)- 105 మ్యాచ్‌లలో- 3538 రన్స్
4. మార్టిన్ గప్టిల్ (న్యూజిలాండ్)- 122 మ్యాచ్‌లలో- 3531 రన్స్
5. పాల్ స్టిర్లింగ్ (ఐర్లాండ్)- 134 మ్యాచ్‌లలో- 3438 రన్స్.

# చరిత్ర సృష్టించిన కివీస్ పేసర్:

### ప్రపంచంలోనే ఏకైక బౌలర్‌గా రికార్డు



న్యూజిలాండ్ వెటరన్ పేసర్ టిమ్ సౌతీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్లో 150 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు.

తద్వారా క్రికెట్ ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్‌గా రికార్డులకెక్కాడు. పాకిస్తాన్‌తో తొలి టీ20 సందర్భంగా సౌతీ ఈ అరుదైన ఫీట్ నమోదు చేశాడు.

కాగా ఐదు టీ20లు ఆడేందుకు పాకిస్తాన్ జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా ఇరుజట్ల మధ్య అక్లాండ్ వేదికగా తొలి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన షాహిన్ ఆఫ్రిది బృందం న్యూజిలాండ్‌ను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది.ఈ క్రమంలో డారిల్ మిచెల్(27 బంతుల్లో 61- నాటౌట్), కెప్టెన్ విలియమ్సన్ (57) అద్భుత అర్ధ శతకాలతో మెరవగా.. కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 226 పరుగులు సాధించింది. ఇక భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ 18 ఓవర్లకే చేతులెత్తేసింది. 180 పరుగులకు ఆలౌట్ అయి 46 పరుగుల తేడాతో ఓడిపోయింది.


**ఏకైక బౌలర్‌గా రికార్డు**

ఇదిలా ఉంటే.. ఈ మ్యాచ్‌లో టిమ్ సౌతీ.. మహ్మద్ రిజ్వాన్(25), ఇఫ్తికర్ అహ్మద్(24) రూపంలో రెండు బిగ్ వికెట్లు తీశాడు. అబ్బాస్ ఆఫ్రిదిని అవుట్ చేసిన క్రమంలో.. అంతర్జాతీయ టీ20లలో తన 150వ వికెట్ నమోదు చేశాడు సౌతీ

# సూపర్ మేన్‌ను తలపించేలా. హనుమాను

అంజనాద్రి అనే వూరిలో హనుమంతు (తేజ సజ్జ) అతని అక్క అంజమ్మ (వరలక్ష్మి శరత్ కుమార్) వుంటారు. హనుమంతు ఆ వూర్లో అల్లరి చిల్లరిగా తిరుగుతూ చిన్నచిన్న దొంగతనాలు కూడా చేస్తూ ఉంటాడు. ఆ వూరికి హనుమంతు చిన్నప్పటి స్నేహితురాలు మీనాక్షి (అమృత అయ్యర్) డాక్టర్ గా చదువు పూర్తి చేసుకొని వస్తుంది. అదే వూరిలో వున్న ఒక బలమైన వస్తాదు ఆ వూరిలో దోపిడీ దొంగతనాలు చేయించి ప్రజలను భయభ్రాంతులను చేస్తూ ఉంటాడు. ఒకసారి మీనాక్షి వెళుతున్న బస్సు మీదకి దోపిడీ దొంగలు వస్తే, అందరూ బస్సు దిగి ప్రాణాలు కాపాడుకోవటానికి అడివిలోకి పారిపోతారు. ఆ సమయంలో హనుమంతు వచ్చి మీనాక్షిని కాపాడతాడు, అదే సమయంలో దొంగలు హనుమంతుని పొడిచి అక్కడ నదిలో పడేస్తారు. హనుమంతు నీటి అడుగుకి కొట్టుకుపోతున్నప్పుడు అతనికి ఒక మణి దొరుకుతుంది, తరువాత దెబ్బలతో నది ఒడ్డుకు కొట్టుకొచ్చిన అతన్ని ఆ ఊరి ప్రజలు ఇంటికి చేరుస్తారు, కట్లు కడతారు, కానీ అతను కోలుకోవటం కష్టం అంటారు. మణి ప్రభావంతో హనుమంతుకి దెబ్బలు మాయం అయిపోతాయి, ఒక్కసారిగా సూపర్ మాన్ లా తయారవుతాడు. అదే సమయంలో మైకేల్ (వినయ్ రాయ్) అనే అతను అతని అసిస్టెంట్ (వెన్నెల కిషోర్) తో ఆ మణి గురించి తెలిసి అది కాజేయాలని, ఆ వూరికి వస్తారు. ఇంతకీ మైకేల్ ఎవరు? అతను ఎందుకు ఈ మణిని చేజిక్కుంచుకోవాలని అనుకున్నాడు? ఆ మణి నేపథ్యం ఏంటి? సూపర్ మేన్ గా మారిన హనుమంతు ఆ వూరికి ఏమి చేసాడు? అంజమ్మ పాత్ర ఏంటి? ఇవన్నీ 'హనుమాన్' సినిమాలో రంగరించారు.

హాలీవుడ్ లో 'సూపర్ మేన్', 'స్పైడర్ మేన్', 'బాట్ మేన్' ఇంకా చాలా సూపర్ మాన్ కథలతో సినిమాలు వచ్చాయి. ప్రశాంత్ వర్మ భారతీయ పురాణం అయిన రామాయణంలోని హనుమాన్ పాత్రని తీసుకొని ఒక కథను తయారు చేసి ఈ 'హనుమాన్' సినిమా నిర్మించాడు. ఈ సినిమా మొదలవడం కూడా హనుమంతుడు పుట్టడం, సూర్యుడుని పండు అనుకొని తినటానికి వెళ్లడం, ఇంద్రుడు వజ్రాయుధం పెట్టి కొట్టడం అది హనుమంతునికి తగలడం వరకు బాగానే వుంది. ఇక్కడే ప్రశాంత్ వర్మ ఒక చిన్న కథని పెట్టాడు. వజ్రాయుధం హనుమంతునికి తగిలినప్పుడు అతని రక్తపు బిందువు ఒకటి అంజనాద్రి ఊరి దగ్గరలో వున్న నదిలో పడిపోయి నిక్షిప్తం అవుతుంది. ఇదంతా ఆసక్తికరంగా గ్రాఫిక్స్ ద్వారానే చెప్పేసాడు ప్రశాంత్ వర్మ. అంజనాద్రి అనే వూరిలో వుండే పరిస్థితులు, హనుమంతు, అతని అక్క, ఆ ఊరి ప్రజలు ఇలా ఆ ఊరి గురించి కొంచెంసేపు సాగదీసినట్టుగానే చెప్పినా ప్రశాంత్ వర్మ వెంటనే కథలోకి వచ్చేస్తాడు. ఆ ఊర్లో వుండే దోపిడీ దొంగలను అడ్డుకోవటానికి హనుమంతు ఎటువంటి బలం లేకపోయినా ధైర్యంగా ముందుకు రావటం, తరువాత అతనికి సూపర్ పవర్స్ రావటం ఇవన్నీ చాలా ఆసక్తికరంగా చూపించాడు. మొదటి సగం అంతా కూడా చాలా బాగుంటుంది. అయితే రెండో సగం వచ్చేసరికి కొంత సాగదీత సన్నివేశాలు ఉంటాయి. విలన్ అయిన మైకేల్ అంజనాద్రి వూరికి వస్తాడు, హనుమంతు ఎలా సూపర్ మేన్ అయ్యాడు అన్న రహస్యం తెలుసుకొని, దాన్ని ఎలా చేజిక్కుంచుకోవాలనే విషయాలు సరిగ్గా చూపించలేకపోయారు. సంగీత నేపథ్యంతో మొదటసారి పర్వతంలా వున్న హనుమంతుని చూపించినప్పుడు ఆ సన్నివేశం హైలైట్ అనే చెప్పాలి. అలాగే పోరాట సన్నివేశాలు బాగా కోరియోగ్రఫీ చేసి ఆసక్తికరంగా తీశారు. ఈ సినిమాకి నేపథ్య సంగీతం ఒక ప్రముఖ పాత్ర పోషించిందని చెప్పాలి. ఎందుకంటే కొన్ని సన్నివేశాలు నేపథ్య సంగీతంతో చాలా ఎలివేట్ చేసి చూపించాడు దర్శకుడు. ఇక భావోద్వేగ సన్నివేశాల్లో అక్క తమ్ముడు సెంటిమెంట్, లీడ్ పెయిర్ మధ్య వచ్చే కొన్ని సన్నివేశాలు బాగున్నాయి. హనుమంతుని మీద శ్లోకాలతో ఇంకో లెవెల్ కి తీసుకెళ్లాడు. రెండో సగంలో కొంచెం సాగదీత కనిపించినా, తనకున్న పరిధిలో బాగా తీసాడు అనే చెప్పాలి.





# కల్కి విడుదల తేదీ ఖరారు


మే9న విడుదలకు మూవీ మేకర్స్ ఖరారు ప్రభాస్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ వచ్చేసింది. చాలా కాలంగా వాళ్లు ఎదురుచూస్తున్న కల్కి 2898 సినిమా విడుదలపై స్పష్టత వచ్చేసింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్టుగానే.. కల్కి సినిమా రిలీజ్ విషయంలో మెగాస్టార్ సెంటిమెంట్ ను వాడేశారు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై వచ్చి సూపర్ హిట్ అయినా జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా రిలీజైన మే 9న కల్కి ని కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో ప్రభాస్ లుక్ నెక్ట్స్ లెవల్లో ఉంది. ఆ లుక్ కల్కి సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఈ రిలీజ్ డేట్ ప్రమోషన్స్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించింది చిత్ర యూనిట్. ఇక సంక్రాంతి పండుగా సందర్భంగా కల్కి టీజర్‌ను కూడా విడుదల చేసి ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. త్వరలోనే ఈ విషయంపై కూడా అధికారిక ప్రకటన రానుంది. ఇక కల్కి 2898 సినిమా విషయనికి వస్తే.. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతి బ్యానర్‌లో భారీ బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనె, దిశా పటాని నటిస్తుండగా.. లోకనాయకుడు కమల్ హాసన్ విలన్ రోల్ లో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. హాలీవుడ్ రేంజ్ లోల్ తెరకెక్కుతున్న ఈ సినిమా... ఎన్ని రికార్డ్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.




# ప్రపంచవ్యాప్తంగా విడుదలైన కెప్టెన్ మిల్లర్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలతో అభిమానులకు ఊపిరాడకుండా చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం కెప్టెన్ మిల్లర్.అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ మూవీ ప్రపంచవాప్తంగా 1600కుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. కాగా కెప్టెన్ మిల్లర్ తెలుగు విడుదల తేదీపై ఏదో ఒక వార్త నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. తాజాగా ఈ చిత్రం తెలుగులో ఎప్పుడు విడుదలవుతుందని తెలియజేస్తూ కొత్త డేట్‌ను ప్రకటించారు. కెప్టెన్ మిల్లర్ తెలుగు రాష్ట్రాల్లో జనవరి 25న విడుదల కానున్నట్టు వెల్లడించారు. ఈ చిత్రాన్ని తెలుగులో సురేశ్ ప్రొడక్షన్స్, ఏసియన్ సినిమాస్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాయి. ధనుష్, శివరాజ్‌కుమార్, ప్రియాంక మోహన్ తమ యాక్టింగ్‌తో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో వస్తోన్న ఈ మూవీలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ , టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్ఆర్ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించారు. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది.

# అభిమానులతో గుంటూరుకారం రుచి




సుదర్శన్ థియేటర్‌కు వచ్చిన మహేశ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ మూవీ గుంటూరు కారం. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటించిన ఈ సినిమా జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాలు మధ్య వచ్చిన ఈ సినిమాకు ఆడియన్స్ నుండి మిక్సుడ్ టాక్ వచ్చింది. సినిమాలో మహేష్ ఇప్పటివరకు కనిపించినంత మాస్ రోల్ లో కనిపించి ఆడియన్స్ కు ట్రీట్ ఇచ్చాడు. దాంతో.. థియేటర్స్ వద్ద రచ్చ చేస్తున్నారు మహేష్ బాబు ఫ్యాన్స్. ముఖ్యంగా మహేష్ బాబు ఫేవరెట్ థియేటర్ సుదర్శన్ లో ఆ సెలబ్రేషన్స్ నెక్ట్స్ లెవల్లో ఉంటాయి. ఆ హంగామాను చూడడానికి మహేష్ బాబు ఫ్యామిలీ పలుమార్లు అక్కడికి వచ్చి అభిమానులతో సినిమా చూసి ఎంజాయ్ చేస్తుంటారు. ఇందులో భాగంగానే.. శుక్రవారంరిలీజైన గుంటూరు కారం సినిమా చూసేందుకు మహేష్, నమ్రత, ఫ్యామిలీతో కలిసి సుదర్శన్ థియేటర్ కి వచ్చారు. అభిమానులతో కలిసి సినిమా చూస్తూ ఫుల్ ఎంజాయ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి.

# అమ్మ సెంటిమెంట్‌తో త్రివిక్రమ్ టచ్

## గుంటూరు కారంలో ఇరగదీసిన మహేశ్ బాబు

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కోసం ఎదురు చూస్తున్న మహేష్ అభిమానులకు 14 ఏళ్ల తరువాత 'గుంటూరు కారం' సినిమా రూపంలో అవకాశం వచ్చింది. వాళ్ళిద్దరి కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది, ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రావు రమేష్, రాహుల్ రవీంద్రన్ ఇతర తారాగణం. సంక్రాంతి పండగ సందర్భంగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ పండగకి విడుదలైన చిత్రాల్లో అత్యధిక బడ్జెట్ పెట్టిన సినిమా ఇదే. సినిమాపై ముందునుంచే భారీ అంచనాలు ఉండడంతో థియేటర్ల వద్ద అభిమానుల సందడి కనిపించింది.



వెంకటస్వామి (ప్రకాష్ రాజ్) ఒక రాజకీయనాకుడు, అతని కుమార్తె వసుంధర (రమ్యకృష్ణ) కూడా రాజకీయాల్లోకి వచ్చి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తుంది. వసుంధరకి మొదట సత్యం (జయరాం) తో వివాహం అవుతుంది వాళ్ళకి పుట్టిన కుమారుడు రమణ (మహేష్ బాబు). కానీ వూర్లో గొడవలు రావటం అందులో ఆమె భర్త ఉండటంతో, భర్తని, కొడుకుని గుంటూరులో వదిలేసి హైదరాబాదులో వున్న తన తండ్రి దగ్గరికి వచ్చేస్తుంది వసుంధర. అక్కడే రెండో సారి నారాయణని (రావు రమేష్) పెళ్లిచేసుకుంటుంది. వాళ్ళకి రాజగోపాల్ (రాహుల్ రవీంద్రన్) అని కుమారుడు ఉంటాడు. వెంకటస్వామి తన నిజమైన వారసుడు రాజగోపాల్ అని చెప్పుకుంటూ అతన్ని కూడా ఎన్నికల్లో పోటీ చేయించడానికి సమాయత్తం అవుతూ ఉంటాడు. అయితే మొదటి వారసుడు రమణని హైదరాబాదు పిలిపించుకొని తనకి ఆస్తి అవసరం లేదు అని, వసుంధరకి తనకి సంబధం లేదని దస్తావేజు కాయితాల మీద సంతకం పెట్టమని చెపుతూ ఉంటాడు. వెంకటస్వామి వకీలు పాణి (మురళి శర్మ) రమణతో ఎలా అయినా సంతకం పెట్టిస్తాను అని చెప్పి తన కూతురు అమ్ములు (శ్రీలీల)ని గుంటూరు పంపిస్తాడు. అమ్ములు, బాలు (వెన్నెల కిషోర్) తో గుంటూరు వెళుతుంది, కానీ ఆమె రమణతో ప్రేమలో పడుతుంది. ఇంతకీ రమణ సంతకం పెట్టాడా? రమణకి, తల్లి వసుంధర అంటే ఎందుకు కోపం? వెంకటస్వామి తన రాజకీయ భవిష్యత్తు కోసం ఎటువంటి రాజకీయ ఎత్తులు వేసాడు? చివరికి ఏమైంది అనే విషయాల కలబోతే'గుంటూరు కారం' సినిమా.